జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

నిజామాబాద్ | శనివారం 23 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 108 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## షాబ్దిపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీవో హెప్సీబా రాణి ఆకస్మిక తనిఖీ



- లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలపై ఆరా
- నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు
- నర్సరీని పరిశీలించి మొక్కల సంరక్షణపై సూచనలు
- గ్రామాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత





## తూకం వేసినా తరలింపు ఏది..?

2

- వరి ధాన్యం తరలింపులో అధికారుల నిర్లక్ష్యం
- వాహనాలు, హమాలీలు కొరతతో జాప్యం ఏర్పడుతుందంటూ వివరణ
- ఆందోళనలో అన్నదాత
- కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన వరి ధాన్యం
- ధాన్యం తరలింపు కొరకు కొనుగోలు సెంటర్ల వద్ద రైతుల పడిగాపులు

## ప్రభుత్వాలు మారిన రైతుకు అందని పరిహారం?

- అతివృష్టి కారణంగా దెబ్బతిన్న పంటలు
- ఆదుకుంటాం అని సర్వే చేసిన ప్రభుత్వం
- రైతుకు అందని ద్రాక్షేనా
- గత ప్రభుత్వంలో కూడా వడగండ్ల వాన దెబ్బతిన్న పంట పొలాలు
- అందని ప్రతిఫలం

5





# డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలి

**బోధన్ డివిజన్‌లో నేరాల నియంత్రణపై సమగ్ర సమీక్ష సమావేశం.**

**బక్రీద్ బందోబస్తుపై ప్రత్యేక దృష్టి.**

**రోడ్డు ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్‌లు.**



**బోధన్ ఆర్.సి మే 22 (ప్రజాజ్యోతి):** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్‌లో పెండింగ్ కేసుల పురోగతి, నేరాల నియంత్రణ చర్యలపై పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య శుక్రవారం సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. బోధన్ ఏసీపీలు, సీఐలు, ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలు, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ నేపథ్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, చెక్‌పోస్టుల వద్ద 24 గంటల తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వాహనాల తనిఖీల్లో అలసత్వం సహించబోమన్నారు. హత్యలు, హత్యాయత్నాలు, చోరీలు, మహిళలపై నేరాలు, సైబర్ మోసాలు, డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, పేకాట, గుట్కా అక్రమ వ్యాపారాలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీషీటర్లు, పాత నేరస్థులు, బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా బలోపేతం చేయాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. బోధన్ సబ్‌డివిజన్ మహారాష్ట్ర సరిహద్దుకు ఆనుకుని ఉండటంతో సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అక్కడి పోలీసులతో సమన్వయం పెంచుకోవాలని సూచించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, షీ టీమ్స్, ఈగల్ టీమ్స్, చీతా ఫోర్స్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఆన్‌లైన్ మోసాల బాధితులకు వెంటనే స్పందించాలని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని, అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే పేకాట, గుట్కా, ఇసుక తదితర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కమిషనర్ ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి బ్లాక్‌స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. లింకు రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, రహదారులకు అడ్డంగా ఉన్న పొదలను తొలగించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, త్రిబుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, ప్రజల్లో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, ఏసీపీ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ జి. మల్లేష్, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ ఆర్. అంజయ్యతో పాటు సీఐలు, ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# తూకం వేసినా తరలింపు ఏది..?

**వరి ధాన్యం తరలింపులో అధికారుల నిర్లక్ష్యం**

**వాహనాలు, హమాలీలు కొరతతో జాప్యం ఏర్పడుతుందంటూ వివరణ**

**ఆందోళనలో అన్నదాత**

**కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన వరి ధాన్యం**

**ధాన్యం తరలింపు కొరకు కొనుగోలు సెంటర్ల వద్ద రైతుల పడిగాపులు**



**ఏర్గట్ల,ప్రజా జ్యోతి, మే22,** : ఏర్గట్ల మండలంలో సొసైటీల పరిధిలో ఏర్పాటు చేసిన రెండు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసినా తరలింపులో జాప్యంతోరైతులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ, ధాన్యం తరలింపులో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తూకం వేసిన ధాన్యాన్ని రోజుల తరబడి తరలించకపోవడంతో కొనుగోలు కేంద్రాలు ధాన్యపు కుప్పలతో నిండిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో హమాలీలు లేకపోవడంతో ధాన్యం సంచుల్లో నింపే ప్రక్రియ కూడా నిలిచిపోయింది. దీంతో రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దే కుప్పలుగా నిల్వ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆకస్మిక వర్షాలు వస్తే ధాన్యం తడిసి నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనేక మంది రైతులు అప్పులు చేసి పంట పండించగా, ఇప్పుడు ధాన్యం అమ్మకాలు ఆలస్యం కావడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా సిబ్బంది, హమాలీలు, వాహనాలు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారని రైతులు ఆరోపిస్తున్నారు. దొడ్డ వడ్లు కొనుగోలులో తరుగు అధికంగా తీసుకుంటున్నారని తెలిపారు. "తూకం వేసిన తర్వాత వెంటనే ధాన్యం తరలిస్తామని చెప్పినా, రోజులు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కేంద్రాల వద్ద రాత్రింబవళ్లు కాపలా కాయాల్సి వస్తోంది" అని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని వెంటనే తరలించడంతో పాటు, హమాలీలు , రవాణా సౌకర్యాలు కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. తహసిల్దార్ వివరణలి ధాన్యం తరలింపు, హమాలీల కొరత విషయమై మండల తహసిల్దార్ జె.మల్లయ్య ను ప్రజా జ్యోతి వివరణ కోరగా మండల పరిధిలో ధాన్యం తరలింపు కోసం లారీలు, హమాలీల కొరతతో ధాన్యం తరలింపులో కొంత జాప్యం జరుగుతున్న మాటవాస్తవమేనని అందుబాటులో ఉన్న వాహనాలతో, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వాహనాలతో తరలింపు చేస్తున్నామని, నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వారం లోగా ఈ తరలింపు ప్రక్రియను పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ప్రస్తుతం కొంతవరకు వాతావరణం అనుకూలంగానే ఉందని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హమాలీల కొరత వాహనాల కొరత త్వరలోనే తీరుతుందని కొనుగోలు చేసిన ధాన్యాన్ని పూర్తిగా తరలిస్తామని ఆయన 'ప్రజా జ్యోతితో 'తెలిపారు.

# ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహణ

**కామారెడ్డి ప్రతినిధి మే 22. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పట్టణంలోని సత్య గార్డెన్‌లో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరయ్యారు. కార్యక్రమంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి, తోట లక్ష్మి కాంతారావు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ,కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను కేంద్రబిందువుగా తీసుకొని పారదర్శక పరిపాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు నేరుగా చేరే విధంగా అధికారులు పని చేయాలని సూచించారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కేవలం సమీక్ష సమావేశాలకు పరిమితం కాకుండా గ్రామాలు, పట్టణాల్లో కనిపించే మార్పుగా మారాలని అన్నారు. ప్రతి శాఖకు ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించిందని, వాటి





అమలులో వేగం పెంచాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చివరి వ్యక్తికి చేరేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాకుండా వాటికి త్వరితగతిన పరిష్కారం చూపాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, తాగునీరు, రోడ్లు, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో జిల్లా స్థాయిలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే బాధ్యత ప్రతి అధికారిపై ఉందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం ప్రజల జీవన ప్రమాణాలను పెంచే దిశగా ఉండాలని, సమయపాలనతో పనులు పూర్తి చేసి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపాల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ గిరి, డీఎస్పీ మధుసూదన్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్లు లక్ష్మి, పాత రాజు, పట్టణ అధ్యక్షులు సందీప్, కౌన్సిలర్లు అంజాద్, వాజీద్, మజీద్, కాళ్ళ గణేష్, గడ్డమీది మహేష్, లడ్డు, సత్యం, షేరు, జిల్లా నాయకులు అశోక్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొనె శ్రీనివాస్, సుదర్శన్, మండల అధ్యక్షులు రాజగోడ్, శ్రీనివాస్, నౌసిలాల్, కృష్ణ రావు, మాజీ మండల అధ్యక్షులు సుతారి రమేష్, అనంత్ రెడ్డి, గూడెం శ్రీనివాస్, యాదవ రెడ్డి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిరికొండ తూంపల్లి సొసైటీల ఆధ్వర్యంలో జీలుగు విత్తనాల పంపిణీ



**సిరికొండ( ప్రజా జ్యోతి )మే** 22 తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా సిరికొండ మండల రైతులకు సబ్సిడీ పైన జిలుగ విత్తనాలు పంపిణీ సిరికొండ మరియు తుంపల్లి సొసైటీలో పరిధిలో అందించడం జరిగినది. జిలుగు విత్తనాలు పొలంలో చల్లుకొని నీటిని ఇవ్వాలి. మొలకెత్తిన తర్వాత 40 నుంచి 45 రోజులలో మొక్క పూత దశలో ఉన్నప్పుడు పొలంలో నీరు పెట్టుకుని కలియ దున్నుకోవాలి. ఇలా చేయడం వల్ల జీలుగ మొక్కలు నీళ్లలో కుళ్ళిపోయి నెలకు సేంద్రియ కార్బన్, మరియు గాలిలోని యూరియాను స్థిరీకరించి మొక్కకు అందే విధంగా చేయును. యూరియా వాడకం సుమారు సగ బ్యాగు నుంచి ఒక బ్యాగ్ వరకు తగ్గను. 30 కిలోల బ్యాగు వచ్చేసి రెండు నుంచి మూడు ఎకరాల వరకు వాడుకోవచ్చు. 30 కిలోల బ్యాగు ధర 2453 రూపాయలు. ఈ కార్యక్రమంలో సిరికొండ సొసైటీ చైర్మన్ గంగాధర్ మరియు డైరెక్టర్లు, తుంపల్లి సొసైటీ చైర్మన్ రాములు నాయక్, వైస్ చైర్మన్ అబ్బాస్ మరియు డైరెక్టర్లు, జజూా గిరి, దేవిలాల్. హీూా నర్సయ్య మరియు రైతులు పాల్గొనారు

# జిల్లా సెంట్రల్ జైలులో "మూలాఖత్ లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్" ప్రారంభం




**నిజామాబాద్ ప్రజాజ్యోతి మే 22** జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్ర కారగారంలో మూలాఖత్ లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్ ను సంస్థ డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి ఉదయ కృష్ణ, సబ్ జైలర్ మన్మధ రావు తో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఉదయ కృష్ణ మాట్లాడుతూ జైలులో ఉన్న ఖైదీలను కలవడానికి వచ్చే వారి కోసం హెల్ప్ డెస్క్ హెల్ప్ ఫుల్ గా తెలిపారు. జ్యూడిషియల్ రిమాండ్ ఉన్న ఖైదీలు, కోర్టుల ద్వారా శిక్షకు గురి కాబడిన ఖైదీల బంధుమిత్రులు మూలాఖత్ కు రావడం జరుగుతుందని వారికి ఎలాంటి ఇబ్బదులు లేకుండా ఖైదీలతో మూలాఖత్ కు వీలు కల్పిస్తామని అన్నారు. ఖైదీలకు, వారిని చూడటానికి వచ్చేవారికి సందానకర్తగా ఉండి హెల్ప్ డెస్క్ పని చేస్తుందని పేర్కొన్నారు.మూలాకత్ కు వచ్చే వారిలో అత్యధికులు నిరక్షరాస్యులు ఉంటారని వారికి మూలాకత్ దరఖాస్తు నింపి సహాయం చేస్తామని ఆయన తెలిపారు.ఇంకా ఏదైనా న్యాయ సహాయం అందిచడానికి సహాయకారులుగా హెల్ప్ డెస్క్ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జైలు మూలాకత్ గదిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.మూలాకత్ లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్ లో ఇద్దరు న్యాయసేవ సంస్థ ప్యానల్ న్యాయవాదులు,జైలర్, మరో ముగ్గురు పారా లీగల్ వాలంటీర్స్ సభ్యులుగా ఉంటారని ఆయన వివరించారు.హెల్ప్ డెస్క్ ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో సంస్థ డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మహమ్మద్ షాదుల్ల, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శుభం,ప్యానల్ న్యాయవాదులు లక్ష్మి నారాయణ, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో అండగా.. సీఎం సహాయనిధి

**5లక్షల ఎల్.ఓ.సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి**



**సిరికొండ ( ప్రజా జ్యోతి) మే 22** నిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. సిరికొండ మండలం చింతల్ తండాకు కు చెందిన లి కే.నికిత్ లి అనారోగ్య సమస్యలతో.. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.5 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. దీంతో రూ.5లక్షలకు సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను బాధిత కుటుంబ సభ్యులలకు ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు కాగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రన్న ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# తిరుమన్ పల్లి లో దొంగతనం

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే.** 22 ఇందల్వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన బొడ్డు పెద్ద రాజన్న, వయస్సు 55 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం, తాటిపాముల శ్రీనివాస్ గౌడ్ ఇంటిలో జరిగిన చోరీ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం, ఫిర్యాదుదారు ల ఇంటి గుర్తు తెలియని వ్యక్తులు తలుపు గడియ కత్తిరించి తలుపులు తెరిచి ఇంట్లోకి ప్రవేశించి బీరువా లు పగులగొట్టి అందులో ఉంచిన బంగారు–7.5 తులల, వెండి ఆభరణాలు–26 తులలు నగదు దొంగిలించబడినట్లు గుర్తించారు. బొడ్డు పెద్ద రాజన్న తాటిపాముల శ్రీనివాస్ గౌడ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు



# ప్లాస్టిక్ రహిత గ్రామం వైపు అడుగులు: దేవి ఆలయానికి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు విరాళం

గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దాతలకు ఘన సన్మానం

**కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) మే – 22** శుక్రవారం స్థానిక దేవి ఆలయం వద్ద గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఒక ప్రశంసనీయమైన కార్యక్రమం జరిగింది. ఆలయానికి స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు విరాళంగా అందించిన దాతలను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

**ప్లాస్టిక్ రహిత పండుగలు జరుపుకుందాం: మల్యాల సుభాష్ గౌడ్**

కమ్మర్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మల్యాల సుభాష్ గౌడ్ మాట్లాడుతూ... ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్లాస్టిక్ వల్ల ప్రజలు రకరకాల రోగాల బారిన పడుతున్నారని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలని గ్రామ ప్రజలకు సూచించారు.

"ఇకపై అమ్మవారి పండుగలు, శుభకార్యాలు చేసుకునే భక్తులెవరూ ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాసులు వాడకూడదు అన్నారు. భక్తుల సౌకర్యార్థం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్టీల్



ప్లేట్లు, గ్లాసులను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు . గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

**దాతల వివరాలు:**

ఆలయానికి దాదాపు 600 స్టీల్ ప్లేట్లు మరియు స్టీల్ గ్లాసులను విరాళంగా అందించిన దాతల ను వారి ఉదారతను గ్రామ ప్రజలు అభినందించారు. స్టీల్ ప్లేట్లను, గ్లాసులను అందించిన వారిలో రెంజర్ల మహేందర్, ?సంత నడిపి రాజేశ్వర్, ?సున్నం మోహన్, ?గుగ్గిళ్ల దేవరాజ్, ?గుగ్గిళ్ల గణేష్, ?పోల్కం రాజశేఖర్, ?సురేష్ ?మల్యాల శ్యామ్ ,?కొమ్ముల రవి లు ఉన్నారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:**

గ్రామాన్ని మంచి మార్గంలో నడిపించేందుకు దాతలు చేసిన ఈ సహాయాన్ని కొనియాడుతూ వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో: ఉపసర్పంచ్: కొత్తపల్లి అశోక్
మాజీ ఏం పి టి సి మైలారం సుధాకర్,
గ్రామ అభివృద్ధి కమిటీ కోశాధికారి పన్నాల రవి,
కార్యదర్శి పెంట కిషన్
అమ్మవారి ఆలయ అర్చకులు శ్రీపాద రాము తో పాటు గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోధన్ డివిజన్ పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణ .సమీక్ష సమావేశం..

**ప్రజా జ్యోతి బోధన్. మే. 22... నిజామాబాద్** జిల్లాబోధన్ పట్టణంలో బక్రీద్ పండుగ నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి ప్రజలలో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలి
పాత నేరస్థులపై నిఘా పటిష్టము చేయాలి చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై నిర్విరామముగా దాడులు నిర్వహణ , అవసరం అయితే పి.డి యాక్ట్ నమోద బోధన్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై గౌరవనీయులు నిజామాబాదు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్., గారు సమగ్ర సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ సమావేశంలో బోధన్ డివిజన్ ఏ.సీ.పీ , సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు , ఎస్ హెచ్ ఓ లు , ఎస్సైలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ సమావేశం ప్రారంభంలో రాష్ట్ర డిజిపి సార్ ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని , చెక్ పోస్ట్ ల తనిఖీలు తనిఖీలు చేయాలని , వాహనాల తనిఖీలు మరియు చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు.
బోధన్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య , హత్యాయత్నం , చోరీలు , మహిళలపై నేరాలు , సైబర్ మోసాలు , డ్రగ్స్ మరియు గంజాయి అక్రమ రవాణా , పేకాట , గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని , రౌడీషీటర్లు , పాత నేరస్తులు , బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి , అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. బోధన్ సబ్ డివిజన్ మహారాష్ట్ర సరిహద్దు వరకు ఉన్నందున అక్కడి నుండి ఇక్కడికి వచ్చి వెళ్లే వారిపై పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి అక్కడి పోలీసు సిబ్బందితో సత్సంబంధాలు మెరుగుపరచుకోవాలని







ఆదేశాలు జారీ చేశారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , షీ టీమ్స్ , ఈగల్ టీమ్స్ , చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు , బస్టాండ్లు , రైల్వే స్టేషన్లు మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు.
సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు , రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ మరియు గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని , అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. అలాగే పేకాట , గుట్కా , ఇసుక మరియు ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని , ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ , రికార్డుల నిర్వహణ , స్టేషన్ పరిశుభ్రత మరియు సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి , నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. చివరిగా శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని , రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం , రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే మరియు స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్లు నిర్వహించాలని , ఓవర్ స్పీడ్ , త్రిబుల్ డ్రైవింగ్ , మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బోధన్ ఏ.సి.పి శ్రీ శ్రీనివాస్ , సి.టి.సి, ఏ.సి.పి శ్రీ రాజశేఖర్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ జి. మల్లేష్ , సి.సి.ఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీ ఆర్.అంజయ్య , సి.ఐలు , ఎస్హెచ్ఓలు , ఎస్సైలు ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రైవేటీకరణ వద్దు.. ఓపీఎస్ అమలు చేయాలి

బ్యాంకు ఉద్యోగుల క్యాండిల్ ర్యాలీ, నిరసన

**నిజామాబాద్ ప్రజాజ్యోతి మే 22** ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరణ కోసం నిజామాబాద్ జిల్లా బ్యాంకు ఉద్యోగులు శుక్రవారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ప్రగతిభవన్ శాఖ ఎదుట ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం అక్కడి నుంచి నిఖిల్ సాయి ఇంటర్నేషనల్ హోటల్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి తమ డిమాండ్లకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ నిన్న డిప్యూటీ లేబర్ కమిషనర్‌తో జరిగిన చర్చలు పూర్తిస్థాయిలో ఫలించలేదని తెలిపారు. అయితే శనివారం జరగనున్న తదుపరి చర్చల్లో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవేళ సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ రాకపోతే ఈ నెల 25, 26 తేదీల్లో తలపెట్టిన సమ్మెను మరింత ఉధృతంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. నూతన పెన్షన్ విధానం (ఎన్‌పీఎస్) ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించలేకపోతుందని, పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత కోసం పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను తిరిగి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. బ్యాంకుల్లో రోజురోజుకూ పెరుగుతున్న పనిభారం, ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెసెంజర్, ఆర్మ్డ్ గార్డ్ తదితర నియామకాలు చేపట్టకపోవడం వల్ల ప్రస్తుతం ఉన్న సిబ్బందిపైనే అదనపు బాధ్యతలు మోపుతున్నారని విమర్శించారు. ఉద్యోగులకు తగిన వేతనాలు, పదవీ విరమణ తర్వాత మెరుగైన భద్రత




కల్పించడంతో పాటు రిటైర్డ్ ఉద్యోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని కోరారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రజా రంగ బ్యాంకులను బలోపేతం చేయడమే దేశ ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగుల హక్కులను పరిరక్షించే విధానాలు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, పీఎఫ్ఆర్డీఏను కోరారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ రమేష్, గురునాథ్, శ్రీనివాస్, సునంద, ప్రమోద్, సుధాకర్, సుప్రీం, అర్చనతో పాటు పెద్ద సంఖ్యలో బ్యాంకు ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక మైనర్ బాలికపై జరిగిన లైంగిక వేధింపుల కేసును (పోక్సో కేసును) సమర్థిస్తూ, బాధ్యతారహితంగా మాట్లాడిన బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం పస్క నర్సయ్య మాజీ ఎంపీపీ డీసీసీ ప్రధాన కార్యదర్శి

**నిజామాబాద్ ప్రజాజ్యోతి మే 22** పోక్సో కేసు నిందితుడిని వెనకేసుకొస్తారా? బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి వ్యాఖ్యలపై పస్క నర్సయ్య తీవ్ర ఆగ్రహం! ఒక మైనర్ బాలికపై నమోదైన అత్యంత తీవ్రమైన పోక్సో కేసును, నిందితుడిని వెనకేసుకొస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు . చట్టసభల్లో కూర్చునే ఒక ప్రజాప్రతినిధి, బాధితురాలికి న్యాయం చేయాల్సింది పోయి, నేరాన్ని కప్పిపుచ్చేలా మాట్లాడటం దుర్మార్గం. ఆడపిల్లలపై జరిగే అఘాయిత్యాలను కూడా రాజకీయ కోణంలో చూస్తూ, నిందితుడితో బాధితురాలి కుటుంబానికి "బావా-మరదళ్ల బంధం" ఉందంటూ కల్లబొల్లి కథలు చెప్పడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి? ఇది బాధితురాలిని, ఆమె కుటుంబాన్ని తీవ్రంగా అవమానించడమే కాకుండా, విచారణను పక్కదారి పట్టించే కుట్ర. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తక్షణమే బాధిత కుటుంబానికి, తెలంగాణ మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి. నిందితుడు బండి భగీరథ్ వెనుక ఎంతటి రాజకీయ అండదండలు ఉన్నా, చట్టం ముందు ఎవరూ చుట్టాలు కారు. పోక్సో చట్టం పరిధిలో నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే.ఆడబిడ్డల రక్షణ గురించి ప్రగల్భాలు పలికే బీజేపీ, ఇలాంటి పోక్సో కేసు నిందితులను బహిరంగంగా వెనకేసుకొస్తున్న మీ ఎమ్మెల్యేపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో సమాధానం చెప్పాలి.మైనర్ బాలికలపై జరిగే అన్యాయాలపై కాంగ్రెస్ పార్టీ ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడదు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు, ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేసే నాయకులపై మా పోరాటం కొనసాగుతుంది.



# గుండెపోటుతో మరణించిన సాయిలు

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) మే. 22**
ఇందల్వాయి మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామానికి చెందిన సంబారి సాయిలు గత కొన్ని రోజులుగా నల్లవెల్లి గ్రామం నుంచి బోర్గం బి గ్రామంలో ఉంటున్న అతనికి అనుకోకుండా హాట్ స్టాక్ రావడంతో నిన్నటి రోజున చనిపోయినట్టు బంధువులు తెలిపారు సాయిలు వయసు 45. ఇతనికి ఒక కుమారుడు కూతురు భార్య ఉన్నారు ఇతను ఆత్మీయంగా అందరితో కలిసి మెలిసి తిరిగేవాడని బంధువులు అన్నారు



# భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ



**కామారెడ్డి ప్రతినిధి మే 22. (ప్రజాజ్యోతి)** సామాజిక సంస్కర్త, దళితోద్యమ ప్రముఖ నాయకుడు భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవాలను శుక్రవారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన గావించి, భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భాగ్యరెడ్డి వర్మ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని అన్నారు. విద్య, సామాజిక సమానత్వం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్యే ప్రధాన ఆయుధమని భావించి, వారికి చైతన్యం కల్పించేందుకు ఆయన నిరంతరం కృషి చేశారని తెలిపారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమానత్వ భావనతో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

పాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించిన పోలీస్ కళాబృందం

**కామారెడ్డి ప్రతినిధి మే 22. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మద్నూర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కళాబృందం ద్వారా సైబర్ నేరాలపై



అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు మద్నూర్ ఎస్ఐ శ్రీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం పిన్‌లు ఎవరికీ తెలియజేయవద్దని తెలిపారు. బ్యాంక్ అధికారులు గానీ, పోలీస్ అధికారులు గానీ ఎప్పటికీ ఓటీపీలు అడగరని స్పష్టం చేశారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్-100ను సంప్రదించాలని సూచించారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జ్ హెడ్ కానిస్టేబుల్స్ రామంచ తిరుపతి, శేషరావు, పీసీలు ప్రభాకర్, సాయిలు పాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బాన్స్వాడ షీ టీమ్ పీసీ అనిల్, డబ్ల్యూపీసీ పార్వతి, బ్లూ కోట్స్ మేనేజర్ నవీన్, బ్యాంక్ సిబ్బంది మరియు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బ్యాంక్ వినియోగదారులు పాల్గొన్నారు.

# అంతరజిల్లా ట్రాన్స్ ఫార్మర్స్ దొంగలు 7 మంది అరెస్ట్...

**ప్రజా జ్యోతి బోధన్. మే. 22..**
నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో అంతర జిల్లా ట్రాన్స్ఫార్మర్ దొంగలు. 7 ఏడు మంది అరెస్టు చేసిన బోధన్ పోలీసులు ూ1) వనం సాయిలు ూ/శీ సుంకయ్య , వయసు 38 సమత్సరాలు , కులం ఎరుకల , వృత్తి : బిజినెస్ నర్సిఖేడ్ , మెదక్ టౌన్, ప్రస్తుతం : పిల్లి కొట్టాలగాల్లి , డబల్ బెదురూమ్, మెదక్ టౌన్జగన్నాధం సారయ్య శ్రీనివాస్ ూ/శీ రాములు , వయసు 37 సమత్సరాలు, కులం ఎరుకల , =/శీ పిల్లి కొట్టాలగాల్లి , డబల్ బెదురూమ్ , మెదక్ టౌన్
ూ3) వనం పోశెట్టి ూ/శీ సుంకయ్య, వయస్సు 54 సంవత్సరాలు, కులం ఎరుకల, నందిపేట్ గ్రామం మరియు మండలం, ప్రస్తుతం హన్మంతెకిడి బోధన్
ధన శ్రీ కిరణ్ ూ/శీ సుబాష్, వయస్సు 37 సంవత్సరాలు, కులం ఎరుకల, ూఎఎ: కారు డ్రైవర్, . ఫతేనగర్ మెదక్ పట్టణం.దాసరి పోచయ్య వెంకయ్య, వయస్సు 37 సంవత్సరాలు, కులం ఎరుకల, ూఎఎ:లేబర్, శాంతినగర్ నారాయణఖేడ్, మెదక్ జిల్లా

**దొంగిలించబడిన ఆస్తి స్వీకర్తలు:**
1) సయ్యద్ అక్బర్ హుస్సేన్, తండ్రి పేరు సయ్యద్ హుస్సేన్, వయస్సు 42 సంవత్సరాలు, ముస్లిం, స్క్రాప్ వ్యాపారం, నివాసం రాకాసిపేట్ బోధన్
2) షేక్ మహబూబ్ ూ/శీ షేక్ ఉలమ్ రసూల్, వయస్సు 58 సంవత్సరాలు, ముస్లిం, స్క్రాప్ వ్యాపారం, కంఠేశ్వర్ గుపన్పల్లి నిజామాబాద్.
3 ) మాలప్ప మాస్టర్ గౌతమ్ ూ/శీ చిన్న నర్సప్ప , వయసు 25 సంత్సరంలు , కుర్మా , స్క్రాప్ బిజినెస్ , కలకాల గ్రామం , మేడ్చల్ జిల్లా (పరారీలో ఉన్నారు)
4 ) తాయప్ప దంగల్ ూ/శీ మల్లప్ప, వయస్సు 33 సంవత్సరాలు, కుర్మ, స్క్రాప్ వ్యాపారం, అత్విల్లి గ్రామం, మేడ్చల్ జిల్లా (పరారీలో ఉన్నారు)
లిస్వాధీనం చేసుకున్న పదార్థాలు:
1) రాగి కాయిల్స్ 80 కేజీలు
3 మోటార్ సైకిళ్ళు
4 మొబైల్ ఫోన్లు
నాడు సాయంత్రం 5 గంటల సమయం లో రెంజల్ ూఅ తన సిబ్బంది తో కలిసి సాటాపూర్ బై పాస్ వద్ద వాహనాల తనికి చేయుచుండగా 5 గురు వ్యక్తులు మూడు మోటార్ సైకిల్ లపై అనుమనస్పదంగా వస్తు పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా వాళ్ళను పట్టుకొని తనిఖి చేయగా వల్ల వద్ద ఒక గన్ని బ్యాగ్ లో ట్రాన్స్ ఫార్మర్ కాపర్ కాయిల్స్ ఉన్నాయి. వాళ్ళను విచారించగ మెదక్ మరియు బోధన్ కు చెందిన పై వ్యక్తులు గా గుర్తించి గత రెండు సం. రాల నుండి పై 5 గురు వ్యక్తులు ఒక గ్యాంగ్ గా ఏర్పడి మొత్తం (64) ట్రాన్స్ ఫార్మర్ లను డ్యామేజ్ చేసి వాటిలోని కాపర్ కాయిల్ లను దొంగతనం చేసినారు. అందులో నిజామాబాద్ జిల్లా లో రెంజల్ , బోధన్ రూరల్ , బోధన్ టౌన్ , వర్ని, కోటగిరి , నిజామాబాద్ రూరల్ , మోపాల్ , డిచ్ పల్లి , జక్రాన్ పల్లి , ఇందల్వాయి ఏరియాలలో మొత్తం 38 ట్రాన్స్ఫార్మర్ కాపర్ కాయిల్స్ దొంగతనాలు , కామారెడ్డి జిల్లా లో కామారెడ్డి, బాన్స్వాడ, పిట్లం , మద్నూర్ , భిక్నూర్ , యెల్లారెడ్డి , నాగిరెడ్డిపేట్ , పెద్ద కొడపగల్ ఏరియాలలో మొత్తం 20 ట్రాన్స్ఫార్మర్ కాపర్




కాయిల్స్ దొంగతనాలు, మెదక్ జిల్లా లో మెదక్ రూరల్, చేగుంట మరియు వెల్దుర్తి ఏరియాలలో మొత్తం 04 ట్రాన్స్ఫార్మర్ కాపర్ కాయిల్స్ దొంగతనాలు మరియు సిద్దిపేట జిల్లా లో అక్కన్నపేట ఏరియాలో మొత్తం 2 ట్రాన్స్ఫువర్మర్ కాపర్ కాయిల్స్ దొంగతనాలు చేసినారు. దొంగతనం చేసిన కాపర్ కాయిల్ లను బోధస్, నిజామాబాద్ మరియు మేడ్చల్ కు చెందిన స్క్రాప్ షాప్ వాళ్ళకు అమ్ముకుంటున్నారు.
ఇట్టి కేసును చేదించడంలో శ్రీ పి . శ్రీనివాస్ ,ూజూ బోధన్, శ్రీ మస్తాన్ అలీ ,ూజూ ట్రాఫిక్ నిజామాబాద్ సాయినాథ్, జజూ ఇన్స్పెక్టర్ , చంద్ర మోహన్ , ూ× రెంజల్ , మచ్చేందేర్ రెడ్డి , ూ× బోధన్ రూరల్ , విట్టల్ ూశ్రీ సీసీస్ , వెంకట్రామ్

**నిందితుల వివరాలు:**
ూ1) వనం సాయిలు ూ/శీ సుంకయ్య , వయసు 38 సమత్సరాలు , కులం ఎరుకల , వృత్తి : బిజినెస్, నర్సిఖేడ్ , మెదక్ టౌన్, ప్రస్తుతం : పిల్లి కొట్టాలగాల్లి , డబల్ బెదురూమ్, మెదక్ టౌన్
ూ2) జగన్నాధం సారయ్య ఏ శ్రీనివాస్ ూ/శీ రాములు , వయసు 37 సమత్సరాలు, కులం ఎరుకల , =/శీ పిల్లి కొట్టాలగాల్లి , డబల్ బెదురూమ్ , మెదక్ టౌన్
ూ3) వనం పోశెట్టి ూ/శీ సుంకయ్య, వయస్సు 54 సంవత్సరాలు, కులం ఎరుకల, ూఎఎ: కూలీ, చీ/శీ ు.చీశీ.3-69/1/2 నందిపేట్ గ్రామం మరియు మండలం, ప్రస్తుతం =/శీ హన్మంతెకిడి బోధన్
ూ4) ధన శ్రీ కిరణ్ ూ/శీ సుబాష్, వయస్సు 37 సంవత్సరాలు, కులం ఎరుకల, ూఎఎ: కారు డ్రైవర్, =/శీ ు.చీశీ.1-2-100 ఫతేనగర్ మెదక్ పట్టణం.
ూ5)దాసరి పోచయ్య ూ/శీ వెంకయ్య, వయస్సు 37 సంవత్సరాలు, కులం ఎరుకల, ూఎఎ:లేబర్, =/శీ ు.చీశీ.1-9-79/20/1/11/ూ శాంతినగర్ నారాయణఖేడ్, మెదక్ జిల్లా

**దొంగిలించబడిన ఆస్తి స్వీకర్తలు:**
1) సయ్యద్ అక్బర్ హుస్సేన్, తండ్రి పేరు సయ్యద్ హుస్సేన్, వయస్సు 42 సంవత్సరాలు, ముస్లిం, స్క్రాప్ వ్యాపారం, నివాసం రాకాసిపేట్ బోధన్
2) షేక్ మహబూబ్ ూ/శీ షేక్ ఉలమ్ రసూల్, వయస్సు 58 సంవత్సరాలు, ముస్లిం, స్క్రాప్ వ్యాపారం, =/శీ కంఠేశ్వర్ గుపన్పల్లి నిజామాబాద్.
3 ) మాలప్ప మాస్టర్ ఏ గౌతమ్ ూ/శీ చిన్న నర్సప్ప , వయసు 25 సంత్సరంలు , కుర్మా , స్క్రాప్ బిజినెస్ , =/శీ కలకాల గ్రామం , మేడ్చల్ జిల్లా (పరారీలో ఉన్నారు)
4 ) తాయప్ప దంగల్ ూ/శీ మల్లప్ప, వయస్సు 33 సంవత్సరాలు, కుర్మ, స్క్రాప్ వ్యాపారం, =/శీ అత్విల్లి గ్రామం,



మేడ్చల్ జిల్లా (పరారీలో ఉన్నారు)

**స్వాధీనం చేసుకున్న పదార్థాలు:**
1) రాగి కాయిల్స్ 80 కేజీలు
2) 3 మోటార్ సైకిళ్ళు
3 ) 4 మొబైల్ ఫోన్లు

**వివరణ:**
నిన్న తేదీ: 21.05.2026 నాడు సాయంత్రం 5 గంటల సమయం లో రెంజల్ ూఅ తన సిబ్బంది తో కలిసి సాటాపూర్ బై పాస్ వద్ద వాహనాల తనికి చేయుచుండగా 5 గురు వ్యక్తులు మూడు మోటార్ సైకిల్ లపై అనుమనస్పదంగా వస్తు పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా వాళ్ళను పట్టుకొని తనిఖి చేయగా వల్ల వద్ద ఒక గన్ని బ్యాగ్ లో ట్రాన్స్ ఫార్మర్ కాపర్ కాయిల్స్ ఉన్నాయి. వాళ్ళను విచారించగ మెదక్ మరియు బోధన్ కు చెందిన పై వ్యక్తులు గా గుర్తించి గత రెండు సం. రాల నుండి పై 5 గురు వ్యక్తులు ఒక గ్యాంగ్ గా ఏర్పడి మొత్తం (64) ట్రాన్స్ ఫార్మర్ లను డ్యామేజ్ చేసి వాటిలోని కాపర్ కాయిల్ లను దొంగతనం చేసినారు. అందులో నిజామాబాద్ జిల్లా లో రెంజల్ , బోధన్ రూరల్ , బోధన్ టౌన్ , వర్ని, కోటగిరి , నిజామాబాద్ రూరల్ , మోపాల్ , డిచ్ పల్లి , జక్రాన్ పల్లి , ఇందల్వాయి ఏరియాలలో మొత్తం 38 ట్రాన్స్ఫార్మర్ కాపర్ కాయిల్స్ దొంగతనాలు , కామారెడ్డి జిల్లా లో కామారెడ్డి, బాన్స్వాడ, పిట్లం , మద్నూర్ , భిక్నూర్ , యెల్లారెడ్డి , నాగిరెడ్డిపేట్ , పెద్ద కొడపగల్ ఏరియాలలో మొత్తం 20 ట్రాన్స్ఫార్మర్ కాపర్ కాయిల్స్ దొంగతనాలు, మెదక్ జిల్లా లో మెదక్ రూరల్, చేగుంట మరియు వెల్దుర్తి ఏరియాలలో మొత్తం 04 ట్రాన్స్ఫార్మర్ కాపర్ కాయిల్స్ దొంగతనాలు మరియు సిద్దిపేట జిల్లా లో అక్కన్నపేట ఏరియాలో మొత్తం 2 ట్రాన్స్ఫువర్మర్ కాపర్ కాయిల్స్ దొంగతనాలు చేసినారు. దొంగతనం చేసిన కాపర్ కాయిల్ లను బోధస్, నిజామాబాద్ మరియు మేడ్చల్ కు చెందిన స్క్రాప్ షాప్ వాళ్ళకు అమ్ముకుంటున్నారు.
ఇట్టి కేసును చేదించడంలో శ్రీ పి . శ్రీనివాస్ ,ూజూ బోధన్, శ్రీ మస్తాన్ అలీ ,ూజూ ట్రాఫిక్ నిజామాబాద్ సాయినాథ్, జజూ ఇన్స్పెక్టర్ , చంద్ర మోహన్ , ూ× రెంజల్ , మచ్చేందేర్ రెడ్డి , ూ× బోధన్ రూరల్ , విట్టల్ ూశ్రీ సీసీస్ , వెంకట్రామ్ హెడ్ కానిస్టేబుల్ జజూ చీఓఎ , రవి , విశాల్ , హెచ్పిఎల్-కానిస్టేబుల్, రవి, విశాల్ , హెచ్పిఎల్ పార్టీ కానిస్టేబుల్ , కృష్ణ జి. 2264 ల ను గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి సాయి చైతన్య ఐపీఎస్., గారు అభినందించి, ప్రశంసించడం జరిగింది.

# ప్రజాప్రతినిధులు-అధికారులు కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి
ధాన్యం సేకరణలో అధికారుల పనితీరు భేష్
రైతులు పంటమార్పిడి అనుసరించాలి
విలీన గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పకడ్బందీగా చేపట్టాలి
రాష్ట్ర అభివృద్ధిని పక్క రాష్ట్రాలు మెచ్చుకుంటున్నారు..
ఏపీ పర్యటన అనుభవాన్ని పంచుకున్న ఎమ్మెల్యే
తలసరి ఆదాయంలో మీరే టాప్ అని ఏపీ మంత్రి చెప్పడం ఆనందంగా అనిపించింది
ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్ళాలంటే ప్రజాప్రతినిధులు అధికారులు ఫిష్ అండ్ వాటర్ ల ఉండాలి
ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పై కితాబు
ప్రగతి నివేదికలు వివరించిన ఆయా శాఖల అధికారులు
కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే లు పోచారం శ్రీనివాస్ రెడ్డి, దన్ పాల్ సూర్యనారాయణ
రింగ్ విషయంలో ప్రజలు వాస్తవాలు గమనించాలి
రింగ్ రోడ్డు ఇవ్వడం పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంది
అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా స్వాగతించాలి
కోడి గుడ్డు మీద ఈకలు పీకినట్లు ప్రతిపక్షాలు చేయొద్దు

**నిజామాబాద్ రూలర్( ప్రజా జ్యోతి) మే 22**
ప్రజాప్రతినిధులు-అధికారులు కలిసికట్టుగా పనిచేసినప్పుడే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం ప్రజల చెంతకు చేరుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, నగర మేయర్ ఉమారాణి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో కార్యక్రమాలన్నీ ప్రారంభించగా తొలుత సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు. అనంతరం ఆయా శాఖల వారీగా అధికారులు తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఇందులో వ్యవసాయ,ఆరోగ్యం, విద్యా, సంక్షేమ పథకాల అమలు,



తదితర అంశాలపై సంబంధిత అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈ మేరకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఏడు ధాన్యం సేకరణలో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలోనే తొలిస్థానంలో నిలవడం గొప్ప విషయమన్నారు. అందుకు సమిష్టిగా కృషి చేసిన జిల్లా కలెక్టర్, అధికారులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఇంత వేసవి కాలంలో ఓ వైపు ఎండలు మండిపోతుండగా, మరో పక్క లారీల కొరత కేంద్రం విరించి కోతల తదితర సమస్యలను సైతం అధిగమించి జిల్లా మొదటి స్థానంలో నిలవడం నిజంగా అభినందనీయమన్నారు.
ఇక రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో.. ప్రజా సంక్షేమం పెద్దపీటగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ, గృహజ్యోతి, సన్నబియ్యం పంపిణీ పై మాట్లాడారు.. విద్యా,వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపడుతుందన్నారు.
అన్నదాతలు మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలను పండించాలని తద్వారా లాభాలు వస్తాయని చెప్పారు. వ్యవసాయంలో జిల్లా ముందంజలో ఉండడం గొప్ప విషయమన్నారు. ఇది ప్రజాప్రతినిధులు అధికారుల సహకారంతోనే సాధ్యమన్నారు. ఇక ఇందిరమ్మ ఇళ్లు మంజూరు విషయంలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించారన్నారు. విలీన గ్రామాల్లో మంజూరైన ఇండ్లు వివిధ కారణాలతో నిర్మాణం ఆలస్యం కావడం తద్వారా వాటిని తిరిగి తీసుకొని ఇతర లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందన్నారు. అలా జరగకుండా ప్రజలు కూడా అవసరమైతేనే ఇండ్లు మంజూరు చేసుకోవాలని లేదంటే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తదుపరి ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. అలా చేయడం వల్ల మళ్లీ ఇండ్లు మంజూరు అయ్యే అవకాశం ఉంటుందో లేదో అనే అపోహ వీడాలని ఖచ్చితంగా మరో ఫేస్ లో అర్హులకు తప్పకుండా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాబోవు రెండవ విడతలో కూడా మరిన్ని వెసులుబాటులు కల్పించడంతో పాటు మరో 3500 ఇండ్లు సైతం మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఇక విద్యా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఫలితంగా పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని వివరించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు అల్పాహారం తో పాటు కొత్తగ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. పక్క రాష్ట్రాల వారు మనల్ని మెచ్చుకుంటున్నారు: ఎమ్మెల్యే
ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీలో సభ్యుడిగా ఏపీ పర్యటనకు వెళ్లిన సందర్భంగా ఎదురైన అనుభవాలను గుర్తు చేశారు. అక్కడి ఎన్నారై మంత్రి మన తెలంగాణ తలసరి ఆదాయం 4 లక్షలు ప్రత్యేకంగా హైదరాబాద్ 10 లక్షల వరకు ఉంటూ.. ధనిక రాష్ట్రంగా ఉందని చెప్పడం ఆనందంగా అనిపించిందన్నారు. ఇదిలా ఉంటే పక్క రాష్ట్రాల వారు మనల్ని మెచ్చుకుంటున్న కూడా మన రాష్ట్రంలోని ప్రతిపక్షాలు మాత్రం కోడి గుడ్డు పై ఈకలు పీకినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.
రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా అన్నింటిని సమన్వయంతో చేస్తూ ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని స్వాగతించాల్సింది పోయి విమర్శించడం తగదన్నారు. అనంతరం ఇటీవల కాలంలో గ్రామ,మండల,నియోజకవర్గ స్థాయిల్లో చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయడంలో స్వచ్ఛందంగా సేవలు అందించిన సోషల్ మీడియా ప్రతినిధులకు ప్రశంస పత్రాలు అందించి అభినందించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందానీ,జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయగౌడ్, ఆయా శాఖల అధికారులు , ××ఎఖీఔ చైర్ పర్సన్ డా.కవితా రెడ్డి , ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునిపల్లి సాయిరెడ్డి, రూరల్ నియోజకవర్గ అధ్యక్షులు వాసు, ఆయా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామాల సర్పంచులు, మునిసిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలిదిపిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి సురేష్



**కామారెడ్డి ప్రతినిధి మే 22. (ప్రజాజ్యోతి)** పిడిఎస్యు రాష్ట్రకమిటి పిలుపులో భాగంగా ప్రైవేట్,కార్పొరేటు విద్యాసంస్థల్లో ప్రభుత్వాలు పీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి జి సురేష్ మాట్లాడుతూ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలలో రోజురోజుకూ పెరుగుతున్న అధిక ఫీజులను నియంత్రించేందుకు ప్రభుత్వం వెంటనే కఠినమైన ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్న కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య ప్రతి ఒక్కరి హక్కు అని, దానిని ధనికులకు మాత్రమే పరిమితం చేసే విధానాలను ప్రభుత్వం అరికట్టాలని కోరారు. ఫీజుల నియంత్రణ చట్టం ద్వారా జిల్లా స్థాయిలో ఫీజుల నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి విద్యాసంస్థ ఫీజు నిర్మాణాన్ని పారదర్శకంగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అధిక ఫీజులు వసూలు చేసే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యల పరిష్కారానికి పిడిఎస్యు విద్యార్థి సంఘం ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో తల్లితండ్రులు, విద్యార్థులు, యువతీ యువకులు, మేధావులు, ముందుకు రావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు రాకేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి లో జనగణ సర్వే పై ఎమ్మార్వో బాలయ్య సమీక్ష సమావేశం



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే. 22** ఇందల్వాయి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో జనగణన సర్వే నిర్వాణపై సెన్సెస్ సూపర్వైజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశం ఎమ్మార్వో బాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో బాలయ్య మాట్లాడుత జన గణన సర్వేలో అత్యంత బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. మండలంలోని ఏ ఒక్క ఇల్లు కూడా నిర్వహించకుండా ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర వివరాలు సేకరించాలని సూపర్వైజర్లకు ఆదేశించారు. ప్రభుత్వం అందించిన మార్గదర్శకాయాలకు అనుగుణంగా సర్వే ప్రక్రియను పూర్తిచేయాలని ఆయన తెలిపారు. సర్వే సిబ్బంది అందజేసిన నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించి వివరాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా వెంటనే ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. సర్వే పనుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా సమయం పాలతో పనిచేయాలని ఆయన అన్నారు. మీ సమావేశంలో సైన్సెస్ సూపర్వైజర్లు సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సీసీ డ్రైనేజ్ పనులు ప్రారంభించిన గ్రామపంచాయతీ పాలకవర్గం

**సిరికొండ (ప్రజా జ్యోతి ) మే 22** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఒకటో వార్డులో సీసీ డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగింది ఈ పనులకు సహకరించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారికి డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్ర లత



శంకర్, ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి వార్డ్ మెంబర్లు అఖిల్, హేమంత్, మౌనిక ప్రశాంత్, కోమెటిగంగాధర్, బుక్య గంగాధర్, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**సదాశివనగర్, మే 22 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం ధర్మారావుపేట్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. సంతోష్ కుమార్. పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలను పనుల పరిశీలను కూలీలతో మాట్లాడారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు ఈజీఎస్ సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. పనుల ప్రదేశంలో ఉష్ణోగ్రతలు ఎక్కువ ఉన్నందున పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్.కె ఉమర్. పంచాయతీ కార్యదర్శి ఉపాధి హామీ కూలీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం






**కామారెడ్డి ప్రతినిధి మే 22. (ప్రజాజ్యోతి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ఇప్పటికే 75 రోజులు పూర్తయ్యాయని, కార్యక్రమం సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతం శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సత్య కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. అనంతరం "జయ జయ హే తెలంగాణ" గీతంతో కార్యక్రమం ప్రారంభించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, రైతుల శ్రేయస్సు లక్ష్యంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదన్నారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వేగంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రజా పాలన – – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం వేదికగా నిలుస్తుందని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేసి ప్రణాళిక ప్రకారంగా ముందుకు తీసుకువెళుతున్నారని . అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం లేకుండా పనిచేయాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా స్థాయి సమావేశం నకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసి, అధికారులను అప్రమత్తం చేసి ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించి విజయవంతం గా కొనసాగడానికి కృషి చేసిన కలెక్టర్ ను అభినందించారు.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును మరింత సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రాబోయే జూన్ 2న జిల్లా లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసిన ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయడం జరుగుతుందని, , అలాగే జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటలు వేసి రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు వారిని ప్రోత్సహిస్తూ అధికారులు అవగాహన కల్పిస్తున్నారని , అంతర్ పంటలు వేసి లాభాలు పొందుతున్నారని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రాథమిక పాఠశాలల నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయంలో పంట మార్పిడి విధానం, వాణిజ్య పంటలు, కూరగాయల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు అందుబాటులో ఉన్నాయన్నారు. అంతకు ముందు జిల్లా అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనుల తీరును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. జుక్కల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ సంక్షేమ పథకం ప్రజలవద్దకు చేరాలని , అభివృద్ధి లో జిల్లాను ముందు వరసలో ఉండేలా అధికారులు సమన్వయం తో ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్, ఏసీ ఎల్బి ఎన్ వి గిరి, మున్సిపల్ ఛైర్పర్సన్ ఉమారాణి, ఎమ్మార్వో హిమబిందు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన రైతుకు అందని పరిహారం..?

**అతివృష్టి కారణంగా దెబ్బతిన్న పంటలు**

**ఆదుకుంటాం అని సర్వే చేసిన ప్రభుత్వం**

**రైతుకు అందని ద్రాక్షేనా**

**గత ప్రభుత్వంలో కూడా వడగండ్ల వాన**

**దెబ్బతిన్న పంట పొలాలు అందని ప్రతిఫలం**







**రామారెడ్డి మే 22(ప్రజా జ్యోతి)** గత ఖరీఫ్ సీజన్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ ప్రారంభం నుండి మొదలుకొని సీజన్ ముగిసే వరకు కురిసిన భారీ వర్షాలకు కుంటలు చెరువులు నదులు ఉప్పొంగి పొంగిపొర్లాయి. ఈ తరుణంలో రైతులు వేసిన పంట పొలాలు సైతం దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల కొట్టుకపోయిన సందర్భాలు కూడా అనేకం, అయితే రైతును ఆదుకుంటామని చెప్పిన ప్రజా ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో జరిగిన నష్టం వాటిల్లిన పంటలపై నష్టపరిహారం చెల్లిస్తామని అప్పటికప్పుడే వ్యవసాయ శాఖను అప్రమత్తం చేసి సర్వే చేయించారు. తదుపరి పరిహారం ఇవ్వడం మరిచారు. ఇదేవిధంగా గత ప్రభుత్వంలో రబి సీజన్ లో పంట చేతికొచ్చే తరుణంలో ఈదురు గాలులు వడగండ్ల వానకు వరి పంట నేలకొరిగి నష్టం వాటిల్లగా అప్పటికప్పుడే నష్టపరిహారాన్ని అంచనా వేయడానికి వ్యవసాయ అధికారులు పర్యవేక్షించడం జరిగింది. గత ప్రభుత్వంలో 2022-23 రబి సీజన్ లో కూడా ఈదురు గాలులు వర్షాలు కూడా వలన పండిన పంట నేలకొరిగి, చేతికొచ్చే వరి పంట వడ్లు రాలిపోవడం రైతులకు తీవ్ర నష్టాన్ని చేకూర్చింది. ఈ నేపథ్యంలో సర్వే చేసిన ప్రభుత్వానికి నివేదిక అందించామని వ్యవసాయ శాఖ ముమ్మరంగా చెప్పడం జరిగింది. అయినా కూడా రైతుకు నష్టపరిహారం ఒక్క పైసా కూడా అందనీ వైనం..? పరిహారం విడుదల చేసాం అన్నారు. గత ప్రభుత్వంలో అదే పరిహారాన్ని వేరొక శాఖకు ప్రభుత్వమే బదిలీ చేసిందని గత ప్రభుత్వమే చెప్పడం జరిగింది? ఈ యొక్క ప్రభుత్వంలో అయిన రైతులకు జరిగిన నష్టపరిహారం విషయంలో సీజన్ అయిపోయి మరో సీజన్ అయినా కూడా ఇప్పటి వరకు కూడా నయా పైసా అందని వైనం అదేవిధంగా రామారెడ్డి మండల కేంద్రంలో ఏవో భాను శ్రీ నష్టపరిహారం అంచనా వేసిన సర్వే ప్రకారం ఖరీఫ్ లో భారీ వర్షాలకు సుమారు వరి 462 ఎకరాలు, పత్తి 2 ఎకరాలు నష్టం జరిగిందని వివరణ తెలిపారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్ అయిపోయి. రబి సీజన్ కూడా ముగిసింది.జరిగిన నష్టానికి రైతులకు పరిహారం ఎప్పుడు ఇస్తారు అని ఎదురుచూస్తున్న రైతాంగం. ఇకనైనా ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను హక్కున చేర్చుకొని రైతాంగాన్ని పెద్ద చూపు చూస్తుందని రైతులు కోరుతున్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి మృతి చెందిన రైతు



**సదాశివనగర్, మే 22 (ప్రజాజ్యోతి)** ద్విచక్ర వాహనం అదుపుతప్పి రైతు మృతి చెందినట్లు ఎస్సై పుష్పరాజ్. ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై పుష్పరాజ్. తెలిపిన వివరాల ప్రకారం మర్కల్ గ్రామానికి చెందిన రైతు కంచర్ల రాజయ్య వయసు 44 సంవత్సరాలు తండ్రి రాములు మర్కల్ నివాసి తమ వాహనంపై మొక్కజొన్న పంటను చూడటానికి వెళ్తున్న సమయంలో మార్గమధ్యలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోవటంతో హెల్మెట్ లేనందున తలకు తీవ్ర గాయాలు అవడం వల్ల మృతి చెందారు. మృతునికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. ఈ సంఘటనను ప్రత్యేకంగా ప్రస్తావించడానికి ముఖ్యమైన కారణం సంఘటన స్థలాన్ని పరిశీలించినప్పుడు రాజయ్య ఎలిమెంట్ ధరించి ఉంటే ఆయన ప్రాణాలు తప్పకుండా రక్షించబడేవని స్పష్టంగా తెలుస్తుంది కేవలం హెల్మెట్ ధరించకపోవడం వల్లే ఈ ప్రమాదం ప్రాణాంతకంగా మారింది అన్నారు. ప్రజల ప్రాణ రక్షణ కోసం పోలీసు అధికారులు రోడ్లపై తనిఖీలు నిర్వహిస్తూ ఎలిమెంట్ తప్పనిసరిగా ధరించండి అని సూచించినప్పుడు కొందరు సార్ నేను పొలానికి వెళ్తున్నాను పొలానికి వెళ్లేటప్పుడు కూడా ఎలిమెంట్ పెట్టుకోవాలా అని పోలీస్ అధికారులతో ప్రశ్నిస్తుంటారు. కానీ రాజయ్య పొలానికి వెళ్తున్నారు ఆయన ప్రయాణిస్తున్న రహదారి పెద్ద రహదారి కూడా కాదు అయినప్పటికీ ఒక చిన్న ప్రమాదమే ఆయన ప్రాణాలను బలి తీసుకుంది. ద్విచక్ర వాహనంపై మార్కెట్కు వెళ్లిన పొలానికి వెళ్లిన చిన్న దూరం ప్రయాణమైన తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి హెల్మెట్ అనేది కేవలం జరిమానా నుంచి తప్పించుకునేందుకు కాదు మన కుటుంబం కోసం మన ప్రాణ రక్షణ కోసం కాబట్టి ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని ఎస్సై పుష్పరాజ్. అన్నారు.

# మదన్ ఇప్పర్గా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం.





**కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు**

**బిచ్కుంద (ప్రజాజ్యోతి ) 22 మే** ఈరోజు జుక్కల్ నియోజకవర్గంలోని డోంగ్లి మండల పరిధిలోని మదన్ ఇప్పర్గా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారు మరియు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాలను ప్రారభించారు. మొదటగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఫార్మేషన్ రోడ్డును ప్రారంభించారు. అలాగే మహిళా సంఘాల అభివృద్ధికి దోహదపడే విధంగా నూతనంగా నిర్మించనున్న ూ౦+ భవనానికి భూమిపూజ నిర్వహించారు. ఇక గ్రామాభివృద్ధికి ప్రతీకగా నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారు. డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# పంచాయతీ పాలకవర్గ సమావేశం



**సదాశివనగర్, మే 22 (ప్రజాజ్యోతి)** 99 రోజుల ప్రణాళిక లో భాగంగా సదాశివనగర్ మండలం తిమ్మాజీ వాడి గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నూతన పెన్షన్స్ నీటి వసతులు విధి దీపాలు డ్రైనేజీల ఉపాధి హామీ పనుల గురించి ఆదాయ,వ్యాయాయాల ఖర్చుల గురించి పాలకవర్గ సభ్యులు గ్రామపంచాయతీ ఆఫీసులో చర్చించడం జరిగింది ఇట్టి సమావేశం సర్పంచ్ శ్రీమతి నందిపేట భవాని-సాయిలు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జే.రవీందర్ రావు. పంచాయతీ సెక్రెటరీ శ్రీలేఖ. పాలకవర్గ సభ్యులు గురుడు శ్రీనివాస్ రెడ్డి. రాజు. నందిపేట్ మల్కవ్వ. శోభ. నందిపేట్ బాబవ్వ. సమావేశంలో పాల్గొన్నారు.

# షాబ్దిపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీవో హెప్సీబా రాణి ఆకస్మిక తనిఖీ

**లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలపై ఆరా**

**నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు**

**నర్సరీని పరిశీలించి మొక్కల సంరక్షణపై సూచనలు**

**గ్రామాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత**





కామారెడ్డి రూరల్, మే 22 ప్రజాజ్యోతి: కామారెడ్డి మండలం షాబ్దిపూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కామారెడ్డి ఎంపీడీవో హెప్సీబా రాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో కొనసాగుతున్న గృహ నిర్మాణాల పురోగతి, పనుల నాణ్యత, నిర్మాణ సామగ్రి వినియోగం, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలను ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ స్థలాలను సందర్శించిన ఎంపీడీవో హెప్సీబా రాణి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతతో పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద ప్రజలకు శాశ్వత గృహ సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో అక్కడ మొక్కల పెంపకం, సంరక్షణ, నీటి వసతి తదితర అంశాలను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి గ్రామంలో పచ్చదనం పెంపొందించాల్సిన అవసరం ఉందని, మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. నర్సరీ నిర్వహణను మరింత మెరుగుపరచాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ, గ్రామ సెక్రెటరీ లింగం, గ్రామ ప్రజలు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# గర్గుల్ గ్రామంలో ఉపాధి హామీ పనులపై ఎంపీడీవో హెప్సీబా రాణి ఆకస్మిక తనిఖీ

**కార్మికులతో మాట్లాడి సమస్యలపై ఆరా**

**నాణ్యమైన పనులు చేయాలని అధికారుల సూచనలు**

**గ్రామాభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో ఉపయోగకరం : ఎంపీడీవో**





**కామారెడ్డి రూరల్, మే 22 ప్రజాజ్యోతి:** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను కామారెడ్డి ఎంపీడీవో హెప్సీబా రాణి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఆమె పనుల నాణ్యత, కార్మికుల హాజరు, మస్టర్ రోల్స్ నిర్వహణ, వేతనాల చెల్లింపులు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పనిస్థలాలను సందర్శించిన ఎంపీడీవో అక్కడ పనిచేస్తున్న కార్మికులతో నేరుగా మాట్లాడి వారికి ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి అవకాశాలు, పనిదినాలు, వేతనాల చెల్లింపులపై వివరాలు తెలుసుకున్నారు. కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పనులు నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించడంతో పాటు గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా నాణ్యతతో చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఈ పథకం పేద ప్రజలకు ఉపాధితో పాటు గ్రామాభివృద్ధికి కూడా ఎంతో దోహదపడుతోందని ఎంపీడీవో హెప్సీబా రాణి పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆమె తెలిపారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శోభ, గ్రామ సర్పంచ్ చింతల దివ్య, కాంగ్రెస్ నాయకుడు రవితేజ గౌడ్, ఉప సర్పంచ్ ప్రవీణ్, ఫీల్డ్ అసిస్టెంట్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతుండటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## హస్తం పార్టీ గ్రామ పర్యటన

--మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి



**సదాశివనగర్, మే 22 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం పద్మాజీ వాడి ఎక్స్ రోడ్డులో గ్రామ పర్యటన చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు. మహిపాల్ రెడ్డి. మాట్లాడుతూ 99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా ఇందిరమ్మ ఇల్లు పరిశీలించడం జరిగింది ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు వస్తున్నా వానకాలం దృశ్య ఇల్లు త్వరగా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. గృహప్రవేశాల సమయంలో తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి. ఎల్లారెడ్డి అసెంబ్లీ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. ల చిత్రపటాలను గృహప్రవేశ సమయంలో ఫోటోలు ఉంచాలని లబ్ధిదారులకు సూచించారు. సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ బలోపేతనం కోసం సీనియర్ నాయకులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గంగాధర్. పద్మాజీ వాడి గ్రామ అధ్యక్షులు బాలయ్య. సింగిల్ విండో డైరెక్టర్ లింగారెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా భూమని బాలరాజ్ నియామకం

హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఘనంగా నియామక పత్రం అందజేత

రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా బాధ్యతల అప్పగింత

పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని నాయకుల సూచనలు





**కామారెడ్డి రూరల్ మే 22, ప్రజాజ్యోతి:** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా శ్రీ భూమని బాలరాజ్‌కు అధికారికంగా నియామక పత్రం అందజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూరు శాసనసభ్యులు శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ఈ నియామక పత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. నూతన బాధ్యతలు స్వీకరించిన భూమని బాలరాజ్‌కు పలువురు నాయకులు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తోందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎస్సీ సెల్ కీలకపాత్ర పోషించాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు యువత, విద్యార్థులు, సామాన్య ప్రజలను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించేలా కార్యక్రమాలు నిర్వహించాలని భూమని బాలరాజ్‌కు సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీకి మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన భూమని బాలరాజ్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించిన పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని, ముఖ్యంగా ఎస్సీ వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలకు అండగా నిలుస్తానని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ నియామకం పట్ల కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ భూమని బాలరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం రూలర్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**నిజామాబాద్ అర్బన్, ( ప్రజా జ్యోతి )మే 22 :** తలసేమియా పేషంట్ల కోసం ఉద్యోగ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని తెలంగాణా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించగా, పెద్ద సంఖ్యలో రెవెన్యూ ఉద్యోగులు, అసోసియేషన్ ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. తలసేమియా రోగులను ఆదుకోవాలనే తపనతో రక్తదాన శిబిరం నిర్వహించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారిణి బి.గీత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ కుమార్, రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్స ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్ది ఐటమ్ సాంగ్.. ప్రోమో అదుర్స్..!


రామ్ చరణ్ హీరోగా వస్తోన్న రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్ది. ఈ మూవీ కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రంలో చెర్రీ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కనిపించనుంది. బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ సినిమా జూన్ 4న థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. సూపర్ హిట్ ఖాయమంటూ మెగా ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు. అంతేకాకుండా ఈ మూవీ ఓ స్పెషల్ సాంగ్ కూడా ఉందని మేకర్స్ ప్రకటించారు. ఈ ఐటమ్ సాంగ్ కోసం చాలా మంది హీరోయిన్ల పరిశీలించిన మేకర్స్.. చివరికీ కోలీవుడ్ బ్యూటీ శృతిహాసన్‌ను ఎంపిక చేశారు. ఈ సాంగ్‌లో రామ్ చరణ్ సరసన శృతిహాసన్ స్టెప్పులు వేయనుంది. తాజాగా ఈ పాటకు సంబంధించిన ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. హల్లల్లో హల్లల్లో అంటూ సాగే ఈ పాట ప్రోమో చూస్తుంటే మెగా ఫ్యాన్స్‌ను ఊపేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ ఫుల్ సాంగ్‌ను మే 23న భోపాల్‌లో జరగనున్న ఈవెంట్‌లో రిలీజ్ చేయనున్నారు.

## కోలీవుడ్‌లోకి జాన్వీ కపూర్ గ్రాండ్ ఎంట్రీ .. యువ హీరోతో జత కట్టడంపై భారీ బజ్!



బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటి జాన్వీ కపూర్ ఇప్పుడు దక్షిణాది చిత్రసీమలో తన ప్రస్థానాన్ని మరింత విస్తరించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దివంగత అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన జాన్వీ, ఇప్పటికే టాలీవుడ్‌లో దేవర, పెద్ది సినిమాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఇప్పుడు ఆమె తమిళ చిత్రసీమలోకి అడుగుపెట్టబోతున్నారనే వార్త సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.తాజా సమాచారం ప్రకారం, విలక్షణ నటుడు విక్రమ్ కుమారుడు, యువ హీరో ధృవ్ విక్రమ్ సరసన జాన్వీ నటించే అవకాశం ఉన్నట్లు కోలీవుడ్‌లో బలమైన ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరు స్టార్ కిడ్స్ తొలిసారి ఒకే చిత్రంలో జంటగా కనిపించబోతుండటంతో ప్రాజెక్ట్‌పై అంచనాలు పెరుగుతున్నాయి. ధ్రువ్ విక్రమ్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఆయన తదుపరి చిత్రాన్ని యువ దర్శకుడు గణేష్ కే బాబు తెరకెక్కించనున్నట్లు సమాచారం. గతంలో యూత్‌కు బాగా కనెక్ట్ అయిన రొమాంటిక్ కథలతో ఆకట్టుకున్న దర్శకుడు, ఈసారి కూడా ప్రేమ, భావోద్వేగాలు, యాక్షన్ అంశాలను కలిపిన ఒక యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కథను నేటి యువతకు దగ్గరయ్యేలా రూపొందిస్తున్నారని, ఇందులో ప్రేమకథతో పాటు బలమైన భావోద్వేగ అంశాలు కూడా ఉండనున్నాయని టాక్ వినిపిస్తోంది. జాన్వీ గ్లామర్ ఇమేజ్‌తో పాటు ధ్రువ్ నటన శైలిని దృష్టిలో పెట్టుకుని కథను డిజైన్ చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. అలాగే ఈ చిత్రానికి భారీ నిర్మాణ విలువలు ఉండనున్నాయని సమాచారం. ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ ప్రాజెక్ట్‌ను గ్రాండ్ స్కేల్‌లో నిర్మించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. విజువల్స్, మ్యూజిక్, టెక్నికల్ అంశాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా సినిమాను రూపొందించాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని టాక్.ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. స్క్రిప్ట్ ఫైనలైజేషన్, లొకేషన్ ఎంపిక వంటి పనులు చివరి దశకు చేరుకున్నాయని సమాచారం. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా ఆసక్తికర అంశం ఏమిటంటే.. ఈ సినిమాను కేవలం తమిళ భాషకే పరిమితం చేయకుండా మల్టీ-లాంగ్వేజ్ విడుదల దిశగా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లో కూడా ఒకేసారి విడుదల చేసే అవకాశాలను మేకర్స్ పరిశీలిస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

## సత్యదేవ్ కొత్త సినిమా.. 'సమవర్తి' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్!



టాలీవుడ్ నటుడు సత్యదేవ్ సరికొత్త యాక్షన్ మోడ్‌లోకి మారిపోయాడు. ఆయన హీరోగా నటిస్తున్న 16వ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ తాజాగా వచ్చింది. ఈ చిత్రానికి 'సమవర్తి' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ మేకర్స్ అదిరిపోయే ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఆరంభం' ఫేమ్ అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుండగా.. ఈ చిత్రాన్ని ఒక పవర్‌ఫుల్ ఎకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు మేకర్స్. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సత్యదేవ్ చేతిలో గొడ్డలి పట్టుకుని, మునుపెన్నడూ చూడని రీతిలో ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను భారీగా పెంచేశారు. ఒక వైల్డ్ రైడ్‌లా సాగే ఈ కథలో సత్యదేవ్ పాత్ర ఎంతో వైవిధ్యంగా ఉండబోతోందని చిత్రబృందం పేర్కొంది. రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత అఫీషియల్ బ్యానర్లపై జక్కిడి శివ, శశిధర్ సంయుక్తంగా ఈ హై-బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ వైల్డ్ యాక్షన్ థ్రిల్లర్‌లో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, రవీంద్ర విజయ్ తదతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## కేన్స్‌లో మరోసారి మెరవనున్న ఐశ్వర్య రాయ్.. రూమర్లకు చెక్ పెట్టిన మాజీ ప్రపంచ సుందరి!



ప్రపంచ సినీ అభిమానుల దృష్టిని ఆకర్షించే ప్రతిష్ఠాత్మక కేన్స్ చలనచిత్రోత్సవం ప్రతి ఏడాది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ వేడుకల్లో బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఎప్పుడూ తన ప్రత్యేక శైలి, అద్భుతమైన దుస్తులతో అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటారు. అయితే ఈసారి ఆమె కేన్స్ వేడుకలకు హాజరుకావడం లేదంటూ గత కొద్ది రోజులుగా సామాజిక మాధ్యమాల్లో పలు వార్తలు వైరల్ అయ్యాయి. ఈ ప్రచారంతో అభిమానుల్లో నిరాశ నెలకొనగా, ఇప్పుడు ఆ ఊహాగానాలకు ఐశ్వర్య స్వయంగా తెరదించారు. తాజాగా ఆమె తన కుమార్తెతో కలిసి ఫ్రాన్స్‌కు బయల్దేరినట్లు సమాచారం . దీంతో కేన్స్ చలనచిత్రోత్సవం చివరి రోజు కార్యక్రమాల్లో ఆమె పాల్గొననున్నట్లు స్పష్టత వచ్చింది. ఈ వార్తతో అభిమానుల్లో మళ్లీ ఉత్సాహం నెలకొంది. ప్రతీ ఏడాది ఒక ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ తరఫున కేన్స్ వేదికపై సందడి చేసే ఐశ్వర్య, ఈసారి ఆ బ్రాండ్‌కు సంబంధించిన ప్రచార కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. ఆమె స్థానంలో బాలీవుడ్ నటి అలియా భట్ పాల్గొననున్నారంటూ కూడా వార్తలు వినిపించాయి. దీంతో ఐశ్వర్య అభిమానులు నిరాశ వ్యక్తం చేశారు. అయితే తాజాగా ముంబయి విమానాశ్రయంలో ఐశ్వర్య కనిపించడంతో ఆ వార్తలకు పూర్తిగా తెరపడింది. ఇప్పుడు ఆమె కేన్స్ రెడ్ కార్పెట్‌పై ఎలాంటి రూపంలో కనిపించనున్నారనే ఆసక్తి అభిమానుల్లో పెరిగింది. గతంలో ఎన్నో సందర్భాల్లో తన వినూత్నమైన ఫ్యాషన్ ఎంపికలతో ఆమె ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. 2002లో తొలిసారిగా కేన్స్ చలనచిత్రోత్సవానికి హాజరైన ఐశ్వర్య అప్పటి నుంచి ప్రతి ఏడాది తన ప్రత్యేక శైలితో ఆకట్టుకుంటూనే ఉన్నారు. ముఖ్యంగా గతేడాది భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా చీరలో కనిపించిన ఆమె అందరి ప్రశంసలు అందుకున్నారు. నుదుటిపై సింధూరంతో కనిపిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె ప్రతి ఏడాది కేన్స్ వేదికపై చేసే సందడి ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతుంటుంది. ఇప్పుడు మరోసారి ఆమె రెడ్ కార్పెట్‌పై ఎలాంటి శైలితో అభిమానులను ఆకట్టుకుంటారో అన్న ఆసక్తి సినీ, ఫ్యాషన్ వర్గాల్లో నెలకొంది. అభిమానులు కూడా ఐశ్వర్య ప్రత్యేక లుక్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## సూర్యకు సెన్సేషనల్ కంబ్యాక్.. బాక్సాఫీస్‌పై దండయాత్ర రూ.300 కోట్ల క్లబ్‌లో చేరుతుందా?

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న భారీ కంబ్యాక్ ఎట్టకేలకు నిజమైంది. గత కొంతకాలంగా సరైన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న సూర్యకు తాజాగా వచ్చిన 'కరుప్పు' చిత్రం ఆ లోటును పూర్తిగా తీర్చేసినట్టు కనిపిస్తోంది. తెలుగులో 'వీర భద్రుడు' పేరుతో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన మొదటి వారం ముగిసేలోపే ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా పెద్ద సినిమాలు మొదటి వారంలో భారీ వసూళ్లు నమోదు చేయడం కొత్త విషయం కాదు. కానీ 'కరుప్పు' సాధించిన నంబర్లు మాత్రం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం కేవలం ఏడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల మార్క్‌ను దాటేసి మొత్తం రూ.207 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దీంతో ఇది సూర్య కెరీర్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాల్లో అత్యంత వేగంగా భారీ వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచిందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సూర్య కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాలు వచ్చినా, ఈ స్థాయిలో భారీ ఓపెనింగ్స్‌తో పాటు స్థిరమైన వసూళ్లు రావడం అభిమానులను మరింత ఆనందంలో ముంచెత్తుతోంది. ముఖ్యంగా తమిళనాడులో సినిమా అద్భుతమైన రన్ కొనసాగిస్తుండగా, తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, కేరళతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలో కూడా మంచి స్పందన లభిస్తోంది. వీకెండ్ తర్వాత కూడా వసూళ్లు బలంగా కొనసాగడం సినిమాకు ఉన్న బలమైన మౌత్ టాక్‌ను సూచిస్తోంది. ఇప్పుడు ట్రేడ్ విశ్లేషకుల దృష్టి మొత్తం సినిమా తదుపరి లక్ష్యంపై పడింది. ప్రస్తుతం 'కరుప్పు' రూ.300 కోట్ల గ్రాస్ మార్క్ వైపు దూసుకెళ్తోందని వారు అంచనా వేస్తున్నారు. ఇదే స్పీడ్ కొనసాగితే సూర్య కెరీర్‌లోనే కాదు, కోలీవుడ్‌లో కూడా మరో భారీ గ్రాసర్‌గా ఈ చిత్రం చరిత్ర సృష్టించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించగా, సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ సంగీతం అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. కథ, ఎమోషన్స్, యాక్షన్ అంశాలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కలిసి సినిమాను ప్రేక్షకులకు మరింత దగ్గర చేసినట్టు సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పుడు అందరి చూపు ఒక్కటే ..'కరుప్పు' రూ.300 కోట్ల క్లబ్‌లో చేరుతుందా? లేక అంతకుమించి కొత్త రికార్డులకు శ్రీకారం చుడుతుందా అన్నది చూడాలి.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967